GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
MEDIA
మెయిన్ : శుక్రవారం- ఆగస్టు 09-2024 పేజీలు : 3

## హైదరాబాద్ లో ఛార్లెస్ స్క్వాబ్ టెక్నాలజీ డెవెలప్‌మెంట్ సెంటర్



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందంతో కంపెనీ ప్రతినిధుల చర్చలు

**టీ మీడియా,అగస్ట్ 8,డల్లాస్ :**
ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్?మెంట్? సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం.
అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారు, మంత్రి శ్రీధర్ బాబు తో ఛార్లెస్ స్క్వాబ్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హెూవార్డ్ గారు, రామ బొక్కా గారి సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్క్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది.

# సింగరేణిలో సుశీ

# 'హైటెక్" స్కామ్

- 340 మంది కి చెందిన 1.80కోట్లు స్వాహా
- అన్ని చోట్ల ఇదే పరిస్థితి
- గత ప్రభుత్వ కాలం లో అంకురార్పణ
- అధికారుల సహకారం..?
- కేంద్ర ప్రభుత్వం కు పిర్యాదు
- ప్రావి డెంట్ ఫండ్ అధికారుల విచారణ



**టీ మీడియా,ఆగస్టు 8,హైదరాబాద్ బ్యూరో** :ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చే సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్ట ర్ తీవ్ర అన్యాయం చేసారు.సుమారు రు 1.80 కోట్లు స్వాహా చేసారు.అధికారులు సహకారం అందిచడం జరిగింది. అన్ని చోట్ల ఈ రక మైన కుంభ కోణంలు ఉన్నట్లు గ తెలుస్తుంది.ఇవి అన్ని గత ప్రభుత్వ కాలం లోని వి గ తెలుస్తోంది %ఎ%కాయకష్టం చేసే కూలీలకు జెట్ సోర్సింగ్ కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కై సింగరేణి సంస్థ కోసం కష్టపడి పనిచేసే కార్మికుల సంక్షేమానికి సంస్థ పెద్ద పీట వేస్తున్నది. దసరా, దీపావళి బోనస్ లు, లాభాల్లో వాటాలు ఇలా చెప్పుకుంటూ పోతే కోల్ మైనింగ్లో దేశంలో ఏ సంస్థ కల్పించనన్ని సదుపాయాలను సింగరేణి సంస్థ కార్మికులకు ఇస్తు కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కూడా తోడ్పడుతుంది. కాంట్రాక్ట్ పనులు తీసుకున్న కొన్ని సంస్థలు, కొంతమంది సింగరేణి అధికారులు స్వార్థ ప్రయోజనాల కోసం సంస్థను అభాసుపాలు చేస్తున్నారు. కొత్తగూడెం ఓసీపీ 2లో మట్టి తవ్వకాలకు సంబంధించి డ్రిల్లింగ్, ఎక్సావేక్షన్, లోడింగ్, ట్రాన్స్పోర్టేషన్, దంపింగ్, (స్ప్రెడ్డింగ్, లెవలింగ్ మొదలైన ఓవర్ బర్డెన్ పనులు చేసేందుకు సింగరేణి కంపెనీ సుశీ హైటెక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేటు సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించడం జరిగింది. 84 నెలల కాలానికి ఈ పనులు చేసేందుకు సదరు సంస్థకు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటి వరకు 65 నెలలు పూర్తయ్యింది, ఈ కాంట్రాక్టర్ సంస్థ నియమించుకున్న కార్మికులకు ఈపీఎఫ్ (ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్) జమ చేయడంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు వెల్లడి అయింది. ఉద్యోగుల వివరాలు ఈపీఎఫ్ డిపార్ట్మెంట్ కి చూపిస్తూ ఉద్యోగులకు ఇచ్చే వేతనంలో 12 శాతం ఈపీఎఫ్ కట్ చేసుకుని, మరో 12 శాతం మ్యాచింగ్ గ్రాంట్తో పాటు ఈపీఎఫ్ అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ 1% తో కలుపుకొని మొత్తం 25% సుశీ హైటెక్ సంస్థ ఈపీఎఫ్ అకౌంట్లో జమ చేయాలి. అందు కు విరుద్ధం గ ఈ కాంట్రాక్ట్ సంస్థ ఈపీఎఫ్ డిపార్ట్మెంట్ కి ఉద్యోగుల సంఖ్య తక్కువగా చూపిస్తూ, కార్మికులకు న్యాయంగా దక్కాల్సిన డబ్బులను మిగిల్చుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుత్తు న్నాయి.. అందుకు సింగరేణి అధికారులు కొంతమంది స ఎ ా క ా ం ం అందిస్తున్నారు.సమాచారం, అధికారుల సహకారం లేకుంటే కాంట్రాక్టర్ ఇంత పెద్ద తప్పిదం చేయడం కష్టమని కార్మికులు చెబుతున్నారు. సింగరేణి లో ఉన్న కొత్తగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో మట్టి తవ్వకాల పనులు చేయడానికి సింగరేణి కంపెనీ టెండర్లు పిలవడం జరిగింది, ఈ యొక్క టెండర్ లో పాల్గొన్న సంస్థల అర్హతలు, వారు వేసిన కోడ్ చేసిన అమౌంట్ ని బట్టి సింగరేణి కంపెనీ, సుశీ హైటెక్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి మట్టి తవ్వకాల పనులు చెయ్యడానికి 84 నెలల వర్క్ టెండర్ ఇవ్వడం జరిగింది, సుశీ హైటెక్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తన దగ్గర పనిచేసే ఉద్యోగులకు పిఎఫ్ సౌకర్యం కల్పించడం లేదని అధికారులకు కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు అందింది .ఆ ఫిర్యాదును కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యాలయం కొత్తగూడెం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేయగా, విచారణలో భాగంగా సిఎంపీఎఫ్ అధికారులు కొత్తగూడెం జేవిఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు 2 మట్టి తవ్వకాల పనులు చేస్తున్న కాంట్రాక్టర్ క్యాంప్కు వెళ్లి పరిశీలించగా, ఈ కాంట్రాక్టర్ దగ్గర దాదాపు 780 మంది కార్మికులు

## సిపిఎం సీనియర్ నేత

# బుద్ధదేవ్ భట్టాచార్య మరణం

### వామపక్ష ఉద్యమంలో ముగిసిన ఓ అధ్యాయం

### -అలుపెరగని పోరాట యోధుడు





**టీ మీడియా,అగస్ట్ 8, న్యూఢిల్లీ :**
పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య (80) మరణంతో రాష్ట్ర కమ్యూనిస్ట్, వామపక్ష ఉద్యమంలో ఓ అధ్యాయం ముగిసిందని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బుద్ధదేవ్ భట్టాచార్య గురువారం ఉదయం ఆయన నివాసంలో మరణించారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ పొలిట్‌బ్యూరో ఓ ప్రకటన విడుదల చేసింది.1996లో విద్యార్థి దశలో పార్టీలో చేరిన ఆయన విద్యార్థి, యువజన ఉద్యమాల్లో, పలు పోరాటాల్లో పాల్గన్నారు. 1968లో పశ్చిమబెంగాల్ డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1971లో పార్టీ రాష్ట్రకమిటీకి, 1982లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కాలంలోనే ఆయన అంకిత భావంతో వివిధ బాధ్యతలను నిర్వహించే ముఖ్యమైన పార్టీ నేతగా ఎదిగారు. 1985లో నిర్వహించిన పార్టీ 12వ మహా సభల్లో కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. 2000-2015 వరకు పొలిట్‌బ్యూరో సభ్యులుగా కొనసాగారు. పార్టీ విధానాలను రూపొందించడంలో గణనీయమైన కృషి చేశారు.మూడు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా, మంత్రిగా విశిష్టమైన పాత్ర పోషించారు. 2000, నవంబర్‌లో పార్టీ సీనియర్ నేత జ్యోతి బసు నుండి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తర్వాత మరో రెండు పర్యాయాలు ప్రమాణ స్వీకారం చేశారు. వామపక్ష ప్రభుత్వ విధానం మరియు ప్రణాళికల అమలులో కీలక పాత్ర పోషించారు. బుద్ధదేవ్ సాంస్కృతిక సంస్థల అభివృద్ధికి మరియు ప్రగతి శీల సాంస్కృతిక విలువలను కొనసాగించడానికి గణనీయమైన కృషి చేశారు.సాహిత్యంపై మంచి అభిరుచి కనబరిచేవారు. రచయిత, కవి, నాటకరచయితగానూ కొనసాగారు. పలు అంతర్జాతీయ సాహిత్య రచనలను బెంగాలీలోకి అనువదించారు. చైనాలో మార్పులపై విస్తృత కథనాలు రచించారు. ఈ అంశంపై పుస్తకాన్ని కూడా ప్రచురించారు.బుద్ధదేవ్ అంకితభావంతో కూడిన కమ్యూనిస్ట్‌గా, అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారు. ముఖ్యమంత్రి అయినప్పటికీ నిరాడంబరంగా రెండు గదుల అపార్ట్‌మెంట్‌లోనే నివసించారు. ఆయన మృతికి పొలిట్‌బ్యూరో విప్లవ నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపింది. ఆయన భార్య మీరా, కుమారుడు సుచేతన్‌లకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

**అలుపెరగని పోరాట యోధుడు బుద్ధదేవ్**
స్వాతంత్ర్యానంతరం కూడా

## యాంకర్ సుమకు రియల్ ఎస్టేట్ కష్టాలు



- బాధితుల లీగల్ నోటీసులు

**టీ మీడియా, ఆగస్టు 8, హైదరాబాద్:**
టాలీవుడ్ బుల్లితెరపై టాప్ యాంకర్ ఎవరు అంటే.. సుమ కనకాల అని ఠక్కున చెప్పేస్తారు ఎవరైనా.. ఆమె మాటలో చమత్కారం, స్పాంటేనియస్ అందర్ని ఆకట్టుకుంటాయి. ఎలాంటి ఫంక్షన్‌నైనా తన ప్రతిభతో రక్తికట్టిస్తుంది. కేవలం సుమ కనకాల యాంకరింగ్ కోసమే.. ఆమె డేట్ కుదరటం కోసమే ప్రిరీలీజ్ ఫంక్షన్‌లు కూడా వాయిదా వేస్తారంటే ఎటువంటి అతిశయోక్తి లేదు. అందుకే సుమకు వున్న పాపులారిటీని బేస్ చేసుకుని పలు వాణిజ్య ప్రకటనల్లో నటించే అవకాశాలు కూడా ఆమెను వరించాయి. ఇప్పటికే ఆమె ఎన్నో యాడ్స్‌లో నటించారు. అయితే తాజాగా ఆమె నటించిన ఓ వాణిజ్య ప్రకటనే ఆమెను చిక్కుల్లో పడేసింది.ఇటీవల ఆమె నటించిన ఓ రియల్ఎస్టేట్ యాడ్ చూసి అందులో పెట్టుబడులు పెట్టి నష్టపోయామని బాధితులు ఆందోళన చేపట్టారు. ఆమెను యాడ్‌లో చూస్తే ఆ సంస్థలో

# మొన్న మేడిగడ్డ, నేడు సుంకిశాల

- పాపం బిఆర్ఎస్‌దే
- ఉప ముఖ్యమంత్రి భట్టి



**టీ మీడియా, ఆగస్టు 8, హైదరాబాద్:** మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు సుంకిశాల పాపం బీఆర్ఎస్‌దేనని తెలంగాణ ఉప: ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని మండిపడ్డారు.బీఆర్ఎస్ హయాం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. నాసిరకమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందని తెలిపారు.కూలే గోడలు కట్టించి మరొకరిపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .తమ తప్పిదాలు, పాపాలను మరొకరిపై రుద్దేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 2021లో చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిందని, సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారని భట్టి తెలిపారు.బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల ప్రాజెక్టు చేపట్టారని విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని టీజీ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై డిప్యూటీ సీఎం : సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సుంకిశాల ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే చేపట్టారు. సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారు. నీళ్ల కోసమే కదా సాగర్ కట్టింది. గత ప్రభుత్వ ప్రాజెక్టు డిజైన్లు ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో దీని ద్వారా అర్థమవుతోందన్నారు .మీ(బీఆర్ఎస్) కట్టడాలు, మీ పాలన ఏ రకంగా ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. సుంకిశాల ప్రాజెక్టు మేం కట్టింది కాదు, మా హయాంలో చేపట్టిన ప్రాజెక్టు కాదు. మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం మీ(బీఆర్ఎస్)కే చెందుతుందని వ్యాఖ్యానించారు.తెలంగాణలో పెట్టుబడులకు కార్పొరేట్ పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ఎదుగుతోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు తెలపాలని భట్టి సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించామని గుర్తు చేశారు. కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పారు. మరోవైపు, పదోన్నతుల విషయంలో ఉద్యోగులతో చర్చించాలని ఆదేశించామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# ప్రజాహితం టీ మీడియా అభిమతం

మీ అందరి అశీస్సులు,సహకారం,సహాయం తో డిజిటల్ మీడియా లొ ఆగ్రగామీగఎదిగిన,ఎదుగుతున్న టీ మీడియా (టోటల్ తెలుగు మీడియా ) 2024లొ 8వ వార్షికోత్సవ ము లొ అడుగు పెట్టింది.ప్రజాహీతం అనే విధానం కు లోబడి ఏర్పాటు చేసుకున్న స్వీయ నియంత్రణ కమిటీ కలిగి ఉంది.మేము గుర్తించిన /ఎదుటి వారు గుర్తించి తెలియచేసే మా పొరపాట్లు ను కమిటీ చర్చించి నిర్ణయం చేస్తుంది.ఆత్మ విమర్శ తప్పు ఆత్మ వంచన మా సంస్థ లొ ఉండదు..
మా మీడియా లొ వచ్చే కథనాలు చూసి తమ ఉనికి కి ప్రమాదం రోజు,రోజుకి పెరుగుతుంది.ఇది ఆర్థిక మూలాలు దెబ్బ తీస్తోంది అని టీ మీడియా పై అక్కసు వెళ్ళగక్కు తున్న రు.టీ మీడియా ప్రవైట్ వైద్యం,వైద్యులు /విద్య రంగం /ప్రభుత్వం అనుమతి ఇచ్చిన,ప్రభుత్వం కు ఆదాయ వనరుగా ఉన్న మద్యం లైసెన్సు వ్యాపారం కు,మొత్తం గ వ్యాపారం అనే డానికి వ్యతిరేకం అని విషప్రచారం లు కొంతమంది పని గట్టు కొని చేస్తున్నట్లు ద్రుష్టి కి వచ్చింది.దీనితో కొంత వివరరణ ఇవ్వాలి అనుకొన్న ము.మా టీ మీడియా కుటుంబం లొ విద్య /వైద్యం /ఇతర వ్యాపార,పారిశ్రామిక రంగాల వారు ఉన్నారు.

**వివరరణ**
ప్రవైట్ అనే దానికి వ్యతిరేకం కాదు.ప్రభుత్వరంగం ను ప్రవైట్ చేయడం కు మాత్రమే ఆది కూడా ప్రజా హితంగ లేనప్పుడు మాత్రమవ్యతి రేకిస్తాము.అందరికి అన్ని సేవలు ప్రభుత్వపరంగా అందవు కాబట్టి అందె వరకు ప్రవైట్ అవసరం ఉంది. జర్నలిజం మాటున బ్రోకరిజం, విద్య /వైద్యం పేర బ్యూరోక్రాట్ ( ప్రజా హితం కన్నా, తక్కువ పెట్టుబడి తో వారి శ్రమ లేకుండ నే తక్కువ సమయం లో భారీ గ లాభాలు ఆశించే,పొందే వారు ) స్థాయు వ్యాపారం కు,మద్యం వ్యాపారం మాటున విద్వేషక చర్యలు కు వ్యతిరేకం.
1)వైద్యం కు,వైద్యులు కు వారి సేవల కు వ్యతిరేకం కాదు..వైద్యరంగాన్ని వ్యాపారంగా మార్చు కొని ప్రజల అవసరం లు దృష్టిలో పెట్టు కొని (కరోనా సమయం లొ కొంతమంది లాగ )పిడించే అస్పత్రుల నిర్వహకులు,వారికి సహకరించే అధికార,అనది కార యంత్రాగం కు వ్యతిరేకం.
2)ప్రవైట్ విద్య కు వ్యతిరేకం కాదు.వైద్యం లాగ జనం ను బ్రమల్లో పెట్టి, వారి విశ్వాసం,నమ్మకం సొమ్ము చేసుకోవటం అనతి కాలం లొ కోట్లు కోసం అడ్డ తోవ త్రొక్కు తొక్కే వారికీ మాత్రమే వ్యతిరేకం. వ్యాపారం అంటే లాభం కోసం చేసేది.లాభం పొందడానికిచట్టం...న్యాయం,/ధర్మం కు లోబడి కొన్ని అవకాశంలుకల్పించింది.దానిలో సమాజ హితం ఉంది.అది వదిలేసి నా,మా అనుకొంటే కుదరదు.
3)మద్యం వ్యాపారం.ప్రభుత్వ లైసెన్సు షాప్ లు నడుపు కోవడం కు వ్యతిరేకం కాదు.బెల్ట్ షాప్ లు ఇళ్ల మధ్య ఉన్న యి.అక్కడి నివాసితులు కు లేని ఇబ్బంది మాకు అనవసరం.ఆది క రేట్లు, త్రాగే వారు,మేము ఆరేటు కు త్రాగం అంటే వారి వెంట మా మీడియా ఉంటుంది.మద్యం వ్యాపారం ముసుగు లొ లైసెన్సు లేని వైన్ షాప్ లు నిర్వహించడం,డాన్ లు గ వ్యవహ రించడం.చట్టవిరుద్ధ వ్యవ హారాలు,వ్యాపారం కోసం తప్పుడు ధ్రువీకరణ లు ప్రభుత్వం కు ఇచ్చి మోసం చేయడం చేసే వాటికి వ్యతిరేకం అని తెలియ చేస్తున్నాము. విధానం అంటూ లేని,తమకు తాము గొప్ప అనుకొనే వారి కి కూడా టీ మీడియా సమాధానం చెపుతుంది.

**ఇట్లు**
**శనగపాటీ మురళీ కృష్ణ**
**టీ మీడియా కుటుంబం**

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
MEDIA
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

## సిఎం సిద్ధరామయ్యతో పవన్ కల్యాణ్ బేటి

- రాజకీయాలపై మాటామంతి
- ఏనుగుల బెడదపై పవన్ చర్చలు
- కుంకీ ఏనుగులను పంపాలని అభ్యర్ధన



**టీ మీడియా,ఆగస్టు8, బెంగళూరు**
:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో బెంగళూరులో సమావేశమయ్యారు. ఎపిలోని పార్వతీ పురం, చిత్తూరు జిల్లాలో గ్రామాలలోకి ప్రవేశిస్తున్న చొరబడుతున్న ఏనుగులను ఆరికట్టే చర్యల నేపథ్యంలో పవన్ నేడు ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రితో చర్చల కోసం నేడు అమరావతి నుంచి బెంగుళూరు వెళ్లారు.. ముందుగా పవన్ ముఖ్యమంత్రి సిద్దరామయ్య నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.. అక్కడికి చేరుకున్న పవన్ ను ఆప్యాయంగా లొనికి ఆహ్వానించారు సిద్దరామయ్య.. ఇరువురు కొంత సేపు రాజకీయాలపై చర్చించారు.. అనంతరం ఏనుగులు సమస్యలను ప్రస్తావించారు పవన్.. దీనిపై అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బీ ఖంద్రేతో చర్చించలసిందిగా కోరారు.అనంతరం పవన్ మంత్రి ఈశ్వర్ తో భేటి అయ్యారు. చిత్తూరు జిల్లా పరిధిలో, పార్వతీపురం ప్రాంతంలోను ఏనుగులు గ్రామాల్లోకి వస్తూ పంటలు నాశనం చేస్తున్నాయని, అలాగే, స్థానికులకు ఏనుగులు ప్రాణ హాని కలిగిస్తున్నాయి మంత్రి దృష్టికి తెచ్చారు.. ఆ ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమవుతాయన్నారు. కర్ణాటకలో కుంకీ ఏనుగులు ఉండడంతో కొన్నింటిని తమ రాష్ట్రానికి పంపాలని కర్ణాటక అటవీ శాఖ మంత్రిని పవన్ కల్యాణ్ కోరారు.కుంకి ఏనుగుల మనుగడతో పాటు వాటి జీవన విధానంలో మార్పుపై పవన్ కూడా ఆయనతో చర్చించారు. అలాగే, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పని చేసేలా కార్యాచరణ రూపొందించుకునే అంశంపై కూడా పవన్ కల్యాణ్ సుదీర్ఘ చర్చలు జరిపారు.. ఇరు రాష్ట్రాలు అక్రమ రవాణ వివరాలను, వాటిని స్మగ్లింగ్ చేసే వారి సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాలని నిర్ణయించారు.



## తెలంగాణాలో పార్టీని బలోపేతం

**విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**-ఏపీలో జన్మభూమి-2**

**-టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశంనిర్ణయం**

**టీ మీడియా,అగస్ట్ 8, అమరావతి:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. గురువారం(ఆగస్ట్ 8) మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో రాష్ట్ర మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులకు అధినేత చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. రెండున్నర గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో నామినేటెడ్ పదవులపై ప్రధానంగా చర్చించారు. అలాగే త్వరలోనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది.పొలిట్ బ్యూరో సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు వివరించారు. తెలంగాణాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు దృష్టి సారించాలని నిర్ణయించామన్నారు అచ్చెన్నాయుడు. దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకూ తగ్గుతూ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయన్నారు. టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించామన్నారు. సభ్యత్వ రుసుం రూ.100 లతో ప్రారంభిస్తామన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా ద్వారా వారి కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం అందేలా బీమా కల్పిస్తామన్నారు.పొలిట్ బ్యూర్ భేటీలో ప్రధానంగా పేదరిక నిర్మూలనపై చర్చ జరిగిందన్నారు. పేదరిక నిర్మూలనకు త్వరలో విధివిధానాలు రూపొందిస్తామన్నారు అచ్చెన్నాయుడు. విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని నిర్ణయించామన్నారు. జన్మభుమి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించేందుకు రాష్ట్ర సర్కార్ రెఢీ అయ్యిందన్న అచ్చెన్నాయుడు.. జన్మభూమి2 గా నామకరణం చేశామన్నారు. దేశంలోనే తొలిసారిగా ఏపీలో నైపుణ్య గణన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.



## చెక్ పోస్ట్ ఏర్పాటు,బారులు తీరిన లారీలు

**-ఆలస్యంపై యాజమానులు అసహనం**

**టీ మీడియా,అగస్ట్ 8, కాకినాడ :**
కాకినాడ పోర్టు నుండి బియ్యం అక్రమంగా తరలిపోతున్నాయంటూ నూతనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ (తనిఖీ కేంద్రం) వద్ద లారీలు బారులు తీరుతున్నాయి. ఈ చెక్ పోస్ట్ విశాలమైన ప్రదేశంలో కాకుండా ఇరుకుగా ఉండే పోర్టు ప్రాంతంలో దీన్ని ఏర్పాటు చేయడంతో తమకు ట్రిప్పులు తగ్గి నష్టం వస్తున్నాయని లారీ యాజమాన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ పోర్ట్ నుండి పేదల బియ్యం అక్రమంగా తరలిపోతున్నాయని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నూతనంగా చెక్ పోస్టును పోర్టు ఏరియాలోని లారీలు నిలిపే ప్రదేశంలో ఏర్పాటు చేశారు. అయితే అక్కడ సరైన విశాలంగా ఉండే ప్రాంతం కాకపోవడంతో లారీలు కిలోమీటర్ల బారులు తీరాయి. లారీ యాజమానులు, సిబ్బంది తమకు రోజుకు కొన్ని ట్రిప్పులు పడాలని చెక్ పోస్ట్ వద్ద ఆలస్యం కావడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీల్లో సరుకును ఎగుమతి చేసేందుకు సుమారు ఆరు నుంచి ఎనిమిది గంటల సమయం పడుతుందని వారు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ట్రాఫిక్ ఇబ్బందులేని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని లారీ యాజమానులు, సిబ్బంది కోరుతున్నారు. చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం తామ ఆహ్వానిస్తున్నామని కానీ సరైన ప్రదేశంలో అది ఏర్పాటు చేయకపోవడం పట్ల ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొన్నారు.




## పాఠశాలల అభ్యున్నతికి ప్రాధాన్యం

**టీ మీడియా, ఆగస్టు 7, మహానంది:**
పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యతతో పాటు, విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తామని విద్య కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని డి పి ఈపీ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల తదితర పాఠశాలల్లో గురువారం విద్య కమిటీ ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఎయిడెడ్, జిల్లా పరిషత్, తదితర పాఠశాలలలో విద్యా కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. విద్యా కమిటీలను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే మహానంది మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నారు.పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయులు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవిజ్ఞానానికి ఆవహలంబనగా నిలిచి, చదువుకు సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, ప్రధానోపాధ్యాయులు రవణమ్మ, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్లు కొలిమి ఉస్సేన్, ఎం నాగేంద్ర, కే .మేరీ, పోలూరి మెహతాబ్, వైస్ చైర్మన్లు ఉసేన్ బి, చిన్న నరసింహుడు, కే .నౌషాద్, టి .లక్ష్మీదేవి, విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి కపర్ది పూజలు



**టీ మీడియా, ఆగస్టు 7, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను గురువారం కర్నూలు జిల్లా నూతన జడ్జి కపర్ది దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బయో బిటుమెన్ మిశ్రమంతో రోడ్లు..

- **వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

**టీ మీడియా, ఆగస్టు 8, ఢిల్లీ**
:రోడ్ల నిర్మాణంలో 35శాతం వరకు బయో బిటుమెన్ మిశ్రయం ఉపయోగించనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. దాంతో ప్రభుత్వం రూ.10వేలకోట్ల వరకు ఆదా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. పెట్రోలియం ఆధారిత బిటుమెన్‌లో 35శాతం వరకు లిగ్నిన్‌ను కలిపేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందని.. ఇందులో ఎక్కువ భాగం ఇతరదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. బిటుమెన్ అనేది ముడి చమురు నుంచి వెలువడిన నల్లటి పదార్థం. రోడ్లతో పాటు పైకప్పులను నిర్మించేందుకు విస్తృతంగా ఉపయోగిస్తారు. రాజ్యసభలో ఓ ప్రశ్నకు గడ్కరీ సమాధానం ఇస్తూ.. ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ భారత్‌ది అని తెలిపారు. 90శాతం వరకు బిటుమెన్ వినియోగిస్తున్నట్లు తెలిపారు2023–24లో 88 లక్షల టన్నుల వినియోగం ఉందని.. 2024–25లో 50శాతం వరకు దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. వార్షిక దిగుమతి నుంచి రూ.25వేల నుంచి రూ.30వేల కోట్లు ఉంటుందని చెప్పారు. రైతులు ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడంతో పాటు ఇంధన ఉత్పత్తిదారులుగా మారుతున్నారని తెలిపారు. సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (%జక్మక్మక్మీ%), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం డెహ్రాడన్ వరిగడ్డి నుంచి బయో బిట్‌మిట్‌ను



అభివృద్ధి చేశాయని చెప్పారు. వరిగడ్డిని దహనం చేస్తుండడంతో ఢిల్లీలో వాయు కాలుష్యం ఇబ్బందికరంగా మారుతుందన్నారు. టన్ను వరిగడ్డి పొట్టు నుంచి 30శాతం వరకు బయో బిటుమెన్, 350 కిలోల బయో గ్యాస్ వస్తుందన్నారు. బయో బిటుమెన్‌ను తారుగా మార్చడం విజయవంతమైందన్నారు. దాంతో రూ.10వేలకోట్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. పేటెంట్ కోసం ఇప్పటికే దరఖాస్తును సమర్పించామన్నారు. పెట్రోలియం ఆధారిత తారు కిలో రూ.50 పలుకుతుందన్నారు. బయో మాస్‌తో తయారు చేసిన బిటుమెన్ ధర కిలో రూ.40కే వస్తుందన్నారు.పానిపట్‌లో వరి గడ్డితో రోజుకు లక్ష లీటర్ల ఇథనాల్‌ను తయారు చేసే ప్రాజెక్ట్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు ఉందని తెలిపారు. రోజుకు 150 టన్నుల బయో బిటుమెన్, సంవత్సరానికి 88వేల టన్నుల బయో ఏవియేషన్ ఇంధనం సైతం తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మనకు 450 ప్రాజెక్టులు ఉన్నాయని.. గడ్డిని బయో సీఎన్‌జీగా మారుతున్నామని.. లిగ్నిన్‌ను సైతం పొందుతున్నామన్నారు. ఈ 450 ప్రాజెక్టులు హర్యానా, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయని.. ఇక్కడ బయోమాస్ (స్టబుల్) బయో-సీఎన్‌జీగా మారుస్తుందని.. లిగ్నిన్ లభిస్తుందన్నారు. దాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆర్డర్లు సైతం ఇస్తున్నామన్నారు. దిగుమతులను తగ్గించడంతో పాటు వాయు కాలుష్య సమస్యను సైతం పరిష్కరించబోతుందన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చాలా పర్యావరణ అనుకూల నిర్ణయాలు తీసుకుందని.. ఫ్లై యాష్‌ని సైతం వినియోగిస్తున్నట్లు తెలిపారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా ఆగస్టు 8 గోదావరిఖని ప్రతినిధి**
: రామగుండం కార్పోరేషన్ పరిధిలో 44 డివిజన్ కు చెందిన సంగె రవి కుమారుడు రిషి ఆదిత్య గుండాల జలపాతంలో ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చెందర్ పరామర్శించారు. నర్సింగ్ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, 44 డివిజన్ ఇంచార్జ్ సత్యం, నాయకులు నీరటిశ్రీనివాస్ , బక్కి కిషన్ ,కోడిరామకృష్ణ , రాజేందర్, హరికృష్ణ, విద్యాసాగర్, మొగిలి తదితరులున్నారు.



## బుద్ధారం గండినీ టూరిజం హబ్ గా మార్చుకుందాం : ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 8, వనపర్తి. బ్యూరో :**
రానున్న కాలంలో గోపాల్పేట మండలం బుద్ధారం గండి ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మార్చుకుందామని ఇప్పటికే బుద్ధారం గండిలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కోసం భూ సర్వే పూర్తయిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం గండి ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం కమిటీ సభ్యులకు శాలువాలు పూలమాలలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గండి ఆంజనేయస్వామి ఆలయం రానున్న కాలంలో టూరిజం హబ్ గా మారబోతుందని అందుకు పర్యాటక శాఖ నుంచి ఇప్పటికే రెండు కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు త్వరలోనే హరిత హోటల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ని వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తా

**-చైర్మన్ షేక్ మాలి భాష**

**-నూతన చైర్మన్ కు సన్మానం**

**టీ మీడియా, ఆగస్టు 7, సిరివెళ్ల:**
సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నూతనంగా చైర్మేన్ గా ఎన్నికైన షేక్ మాలి భాషను నేషనల్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న శాలువా వేసి, పూలమాలతో ఘనంగా సత్కరించినట్లు చిన్నా గురువారం తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మేన్ మాలి భాష, చిన్నాలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో నాడు నేడు పనులతో ఆగిపోయిన, పనులను సైతం సత్వరమే పూర్తిచేసి, విద్యార్థులకు అన్ని విదాల సౌకర్యాలు కల్పించి, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు అవరోధించే విధంగా తమ వంతు కృషి సహాయ సహకారాలు అన్ని వేళలో ఉంటాయని, అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల సైతం పాఠశాల అభివృద్ధికై, తమ వంతు సహాయ సహకారాలు అందించి, విద్యార్థుల సముచిత భవిష్యత్తుకై తోడ్పడవలసినదిగా వారు తెలిపారు.

## నేడు మాజీ సీఎం జగన్ రాక



**టీ మీడియా, ఆగస్టు 7, మహానంది:**
మహానంది మండలం సీతారామాపురం గ్రామంలో హత్యా ఘటనలో మృతి చెందిన సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు శుక్రవారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రానున్నారు.మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, సీతారామాపురం గ్రామానికి మధ్యాహ్నం 12:30 గంటలకు చేరుకొని, హత్యా ఘటనలో మృతి చెందిన, పెద్ద సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని తెలిసింది.



## 70.12 లక్షల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఆగస్టు 8, జన్నారం:**
రూ.70 లక్షల 12వేల 676ల చెక్కులను103 లబ్ధిదారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశం హాల్లో గురువారం 61 మంది ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, 42 మంది ఆసుపత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సి.రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీఓ ఠాగూర్ శశికళ, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, సీనియర్ నేతలు మిక్కిలినేని రాజశేఖర్, గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, సయ్యద్ ఫసిఉల్లా, డి.లక్ష్మీనారాయణ, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, కంప సుందర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సివిల్స్ అభయ హస్తం గడువు పొడిగింపు

**-సీఎండీ ఎన్.బలరామ్**

**టీ మీడియా, ఆగస్టు 8, సింగరేణి భవన్ (హైదరాబాద్:)** :
సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం గడువును ఈనెల 12 తేదీ వరకు పొడిగించినట్లు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధిస్తే సింగరేణి తరపున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా గత నెల 20వ తేదీన ఈ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- **కామేపల్లి సొసైటీ చైర్మెన్ పుచ్చకాయల వీరభద్రం వెల్లడి**

**టీ మీడియా ఆగస్టు 8 -కామేపల్లి**
రాష్ట్రంలో రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, కామేపల్లి సొసైటీ చైర్మెన్ పుచ్చకాయల వీరభద్రం అన్నారు. మండల కేంద్రంలో రైతు వేదిక నందు కామేపల్లి సొసైటీ పరిధిలో రుణమాఫీ పొందిన రైతులకు గురువారం రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతు సంక్షేమమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి రుణమాఫీ చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో తారా దేవి, వైస్ చైర్మెన్ గుజ్జర్లపూడి రాంబాబు, డైరెక్టర్లు, సొసైటీ సీఈఓ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**టీ మీడియా ఆగస్టు 8 -కల్లూరు**
స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. స్కూల్ విద్యార్థులకు టైఫాయిడ్, వాంతులు, విరోచనాలు, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండటం కోసం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు, వైద్య ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



## బ్లీచింగ్ పౌడర్, వీధి బల్బులు అందించిన కావటి రాజు యాదవ్

**టీ మీడియా, ఆగష్టు 8, ఓదెల:**
పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం,బయమ్మపల్లి గ్రామ పంచాయతీ, కి బ్లీచింగ్ పౌడర్ మరియి బల్బ్ లు ఓల్డర్స్ అందిదిచించిన యాదవ సంగం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ ఈ సందర్బంగా రాజుయాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ని ప్రజలు కొందరు విడిదిపాలు వెలగడం లేదని చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని మరియు బావులలో బ్లీచింగ్ పౌడర్ వేయడం లేదని తన దృష్టికి తీసుకు రాగ స్పందించి వెంటనే 2 బ్లీచింగ్ పౌడర్ బాగ్స్ మరియు 50 బల్బులు, 20 ఓల్డర్స్ గ్రామ పంచాయతి కార్యదర్శి శ్రీను యాదవ్ కు సుమారు 10000క్ష00 విలువ గల సామాగ్రిని అందజేయడం జరిగినది, ప్రజలందరూ ఈ సీజన్ లో కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ఇంటిని ఇంటి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముక్యంగా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపినారు ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనుయాదవ్ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీ కి సామాగ్రి అందించినందుకు కావటి రాజుయాదవ్ కి మా గ్రామ ప్రజల తరుపున మరియు గ్రామపంచాయతీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో, మండల యాదవ సంఘం అధ్యక్షులు కావటి రాజు యాదవ్, మాజీ సర్పంచ్, తెలుసురి కొమురయ్య, మాజీ సర్పంచ్ పడాల రాజు, పంచాయతీ కార్యదర్శులు భాను ప్రసాద్, శ్రీను యాదవ్, వేణు, కారోబర్ బాకారాపు, కుమారస్వామి యాదవ్, మరియు సూపర్డెంట్, మెడికల్ ఆఫీసర్ సృజన, ఏ ఎన్ ఎం మాధవి, మరియు గ్రామ నాయకులు, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, గాలి రాజు యాదవ్, ఆలేటి సంపత్ రెడ్డి, మద్దూరి లింగయ్య యాదవ్, గాలి చేరాల యాదవ్, గిరాం చంద్రరావు, మద్దూరు కొమురయ్య యాదవ్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం, బదిలీపై వెళ్తున్న, భయమాపల్లి పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన, భాను ప్రసాద్ కి, వీడ్కోలు పలుకుతూ, నూతనంగా, బయమ్మపల్లి, కి కార్యదర్శిగా నూతనంగా శీను యాదవ్ కి స్వాగతం పలికారు.



## రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలి

**-తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం**

**టీ మీడియా, ఆగస్టు 8, వనపర్తి బ్యూరో :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆగస్టు 21న రవీంద్రభారతిలో టీఎంజేఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నాం. కనుక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల జర్నలిస్టులు ఈ మహాసభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం
రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపు మేరకఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు గురువారం వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి నివాసంలో గురువారం కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటేపాగ హుస్సేన్ మాదిగ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గంధం రవికుమార్, పోతుగంటి చెన్నయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు, బచ్చలకూర పరమేశ్వరి మాదిగ, మాదిగ ఉద్యోగస్తుల రాష్ట్ర నాయకుడు తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

**టీ మీడియా ఆగస్టు 8 గోదావరిఖని ప్రతినిధి:**రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని 1 టౌన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ పి. ప్రవీణ్ పీసీ .3386 గుండెపోటుతో ఇటీవలే మరణించడంతో ఆయన భార్య అనూషకి భద్రత ఎక్స్గ్రేషియా 5,49,000 (ఐదు లక్షల నలబై తొమ్మిది వేల రూపాయల ) చెక్ ను గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తన కార్యాలయం లో భద్రత చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందేలా చూస్తామని తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.

## యువత మత్తుకు డ్రగ్స్ కి బానిసలుగా మారోద్దు

**నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేష్ యాదవ్**



**టీ మీడియా, ఆగస్టు 8, వనపర్తి బ్యూరో :** ఆత్మకూర్ మండలం మేడేపల్లి గ్రామనికి చెందిన పుష్పలత అనే మహిళా డెలివరి కోసం వనపర్తి జిల్లా ప్రభుత్వ ఎంసిఎచ్ హాస్పటలో అడ్మిట్ కావడం జరిగింది. ఆమెకి ఏబి నెగిటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ తెలుపగా, స్పందిన నేస్తం ఫౌండేషన్ సభ్యుడు కిషోర్ దేవరకద్ర నుండి వచ్చి న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్లో చాలా అరుద్దుగా దొరికే ఏ బి నెగిటివ్ రక్తదానం చేయడం జరిగింది. అలాగే నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేష్ యాదవ్ మాట్లాడుతూ యువతకు ఒక సందేశని ఇచ్చారు.యువత మత్తుకు, అలవాటు పడి డ్రగ్స్ కి బానిసలుగా మారుతున్నారు. దయచేసి వాటికీ దూరంగా ఉండి, మీ కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉండాలని సూచన ఇచ్చారు.



## ప్రపంచ జ్ఞానాన్ని అందించే నేస్తం పుస్తకం

**పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక**

**టీ మీడియా, ఆగస్టు 8, వనపర్తి బ్యూరో :** ప్రపంచ జ్ఞానాన్ని అందించే ఉత్తమ నేస్తం పుస్తకం అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో గురువారం పుస్తక సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ పుస్తకాలు మానవ జీవితానికి చక్కటి దిశా నిర్దేశం చేసే మార్గదర్శిగా ఆయన వివరించారు.విలువలతో కూడిన పుస్తకాలు ప్రజలకు అందుబాటులోకి రావాల్సిని అవసరం చాలా ఉందని అందుకే నిరుపయోగంగా ఇళ్లలో ఉంచుకున్న అలాంటి గ్రంథాలను తాము సేకరించి ప్రజకు చేరువ చేస్తున్నామని శంకర్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని కేడీఆర్ నగర్ కు చెందిన సత్యనారాయణ గౌడ్ తనతో ఉన్న దాదాపు రెండు వందల గ్రంథాలను కళా వేదిక సభ్యులకు అందజేశారు.

ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు సూర చంద్ర శేఖర్,డి.రాములు, బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాస్,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము**

**టీ మీడియా, ఆగస్టు 8, వనపర్తి బ్యూరో :** బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో నాగవరం న్యాయి బ్రాహ్మణుకు వనపర్తి బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడిగా నరేష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య
అతిథి బీజేపి వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం , జిల్లా జనరల్ సెక్రెట్రి రామన్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి పాల్గొన్నారు. వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అవుతుంది కాబట్టి పెద్ద ఎత్తున రాష్ట్ర పిలుపు మేరకు కార్యక్రమాలు చేయాలని బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాము మాట్లాడుతూ ప్రతి వార్డులో కచ్చితంగా మున్సిపల్ కౌన్సిలర్ గెలవాలని వార్డు సమస్యలు ప్రజల సమస్యలు జిల్లా పార్టీకి తెలపాలని ప్రతి వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే పట్టణ బిజెపి కమిటీ లేదా జిల్లా కమిటీకి తెలపాలని ప్రతి ఒక్కరిని పిలుపునివ్వడం జరిగింది. రాబోయే కాలంలో బిజెపి బలోపేతం అవుతుందని ప్రతి ఒక్కరు బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజల్లో రోజు రోజుకు సంక్షేమ పథకాలు వెళ్ళిపోతున్నాయని బిజెపి బలోపేతం అవుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. కొన్ని వందల కుటుంబాలకు పీఎం విశ్వకర్మ దాదాపు రెండు మూడు వేల కుటుంబాలకు మైనారిటీలకు శాంక్షన్ చేయడం జరిగింది. వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి రుణ సదుపాయం చేస్తారు. వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ , నవీన్ చారి, అరవింద్, పట్టణ ఉపాధ్యక్షులు పెద్దమారు రాము, విక్రమ్, పట్టణ కార్యదర్శి శివ కుమార్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షులు రవి బీజేపీ నాయకులు అశ్విని పవన్,రవి, రాఘవేందర్ తదితరులకు నాగవరం నరేష్ న్యాయి బ్రాహ్మణులకు బిజెపి పార్టీ గుర్తించి నాకు పట్టణ ఉపాధ్యక్షుడిగా బాధ్యత ఇచ్చినందుకు పేరు పేరునా ధన్యవాదాలు పార్టీని బలోపేతం చేస్తానని పూర్తిగా పార్టీ కొరకు పని చేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 7, మహానంది:**
మహానంది మండలంలోని గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే నైవేద్యాలు సమర్పించి పూజల్లో పాల్గొన్నారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పుట్టల్లో పాలు పోసి,స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ప్రజలు పుట్టల దగ్గర బారులు తీరారు.నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తులతో ఆలయాలు కళకళలాడాయి.

# బంగ్లాదేశ్ టూ హైదరాబాద్

**వయా -పశ్చిమబెంగాల్. భాగ్యనగరంలో హై అలర్ట్**

**టీ మీడియా, ఆగస్టు 8, హైదరాబాద్:**
బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పెద్దఎత్తున పెద్ద ఎత్తున వలసబాట పట్టారు. సరిహద్దుల్లో ఉన్న భారత్‌వైపే ఎక్కువ మంది చూస్తున్నారు. అక్రమంగా హైదరాబాద్ కూడా వస్తున్నట్టు అధికారులు గుర్తించారు. దీంతో హైదరాబాద్ పోలీసులు అలెర్ట్ అయ్యారు. ముఖ్యంగా బాలాపూర్, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, పహడీషరీఫ్, ఫలక్‌నుమా తదితర ప్రాంతాల్లో బుధవారం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ అధిక సంఖ్యలో నగరానికి అక్రమంగా వలసవచ్చారు. చిరువ్యాపారులు, పరిశ్రమలు, భవన నిర్మాణరంగంలో కార్మికులుగా పనిచేస్తూ స్థానికంగా స్థిరపడ్డారు. పలువురు వీలుచిక్కినప్పుడల్లా అక్రమంగా బంగ్లాకు వెళ్లి వస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఇటీవల వారి రాకపోకలు ఎక్కువ కాగా పోలీసులు అప్రమత్తమయ్యారు.

హైదరాబాద్ సహా పలు ప్రాంతాలకు చాలాకాలంగా బంగ్లాదేశ్ నుంచి పలువురు అక్రమంగా వస్తున్నారు. రెండు నెలల క్రితం కోల్‌కతా నుంచి ఖమ్మం చేరిన బంగ్లాదేశ్‌కు చెందిన ఐదుగురు మైనర్లను.. ఆపరేషన్ ముస్కాన్'లో భాగంగా పట్టుకున్నారు. వారంతా భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఓ స్వచ్ఛంద సంస్థ సహాయంతో ఆ పిల్లల్ని సొంత దేశానికి పంపారు. ఇక ఇటీవలే సికింద్రాబాద్‌లో ఓ మైనర్ సహా ఐదుగురు పట్టుబడ్డారు. వారిని అరెస్టు చేసిన పోలీసులు ఎందుకొచ్చారని ప్రశ్నించగా.. చాంద్రాయణగుట్టలో ఉన్న తమ బంధువులు రప్పించినట్లు చెప్పారు. వీరిని అరెస్ట్ చేసినట్టు తెలియగానే వారిని రప్పించిన బంధువులు అజ్ఞాతంలోకి వెళ్లారు.

**.. వయా పశ్చిమబెంగాల్..**





బంగ్లాదేశ్ టూ హైదరాబాద్.. వయా పశ్చిమబెంగాల్ ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇప్పటికే అక్రమంగా చేరిన బంగ్లాదేశీయుల్లో కొందరు దళారులుగా మరింత మందిని నగరానికి రప్పిస్తున్నట్టు గుర్తించారు. అక్రమంగా సరిహద్దు దాటించి రైళ్లలోకి చేర్చేంతవరకూ బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్‌లోని ఏజెంట్లు ఈ దళారులకు సహకరిస్తారు. దీనికి ప్రతిఫలంగా ఒక్కొక్కరికీ 5 నుంచి 6 వేల చొప్పున వసూలు చేస్తారు. బంగ్లాదేశ్ నుంచి మాల్డా ద్వారా సరిహద్దు దాటి కోల్‌కతా చేరవేస్తారు. అక్కడ నకిలీ ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులను తయారుచేసి వీరికిస్తారు. పోలీసులకు చిక్కబోమనే ధీమా వచ్చాక కోల్‌కతా నుంచి రైలుమార్గంలో తెలంగాణకు తరలిస్తున్నట్లు ఇటీవల పట్టుబడిన నిందితుల పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం. ఇలా గత రెండేళ్లలో 1000 మందికి పైగా బంగ్లా నుంచి అక్రమంగా వచ్చి ఉండొచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో వారంతా ఎక్కడున్నారు? వారిని తీసుకొచ్చిన దళారులు ఎవరో తెలుసుకునే పనిలో పోలీసులున్నారు.

## సిపిఎం సీనియర్ నేత
# బుద్ధదేవ్ భట్టాచార్య మరణం

జాతీయ పోరాట విలువలను బుద్ధదేవ్ భట్టాచార్య పాటించారు. సామాన్యుడిగా అందరికీ చేరువయ్యే బుద్ధదేవ్ వ్యక్తిత్వం అతనిని ప్రత్యర్థులకు కూడా ఆమోదయోగ్యమైనదిగా చేసింది. 18 ఏళ్లు పైగా మంత్రిగా, 11 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసినా ఆయన సామాన్యుడిగానే జీవించారు.బుద్ధదేవ్ సాంస్కృతిక సంస్థల రూపశిల్పిగా ప్రసిద్ధి చెందారు. సినిమా, కవిత్వం మరియు నాటకం ఇష్టమైన మాధ్యమాలు. జర్నలిస్టులు, రచయితలతో స్నేహం చేశారు. సొంతంగా కవిత్వం, నాటకాలు రాశారు. ప్రపంచ అత్యుత్తమ రచనలను బెంగాలీలోకి అనువదించారు.బెంగాల్‌లో సీపీఐ-ఎం, లెఫ్ట్ ఫ్రంట్ నాయకుడు ప్రమోద్ దాస్ గుప్తా బుద్ధదేవ్‌ను రాజకీయ రంగంలోకి తీసుకొచ్చారు. 1977లో పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ-ఎం నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చినప్పుడు, బుద్ధదేవ్ భట్టాచార్య కూడా ముప్పై మూడేళ్ల వయసులో నియాసభలోకి ప్రవేశించారు. ప్రముఖ కాంగ్రెస్ నేత ప్రఫుల్లకంటి ఘోష్ ని ఓటమి ఓడించారు. మొదటి అవకాశంలో కమ్యూనికేషన్ మరియు సాంస్కృతిక మంత్రి పదవిని ఆయన చేపట్టారు.

దక్షిణ కోల్‌కతాలోని ఎర్రకోట జాదవ్‌పూర్ నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. జ్యోతిబసు మంత్రివర్గంలో 10 సంవత్సరాలు కమ్యూనికేషన్ మరియు సాంస్కృతిక విభాగాలను నిర్వహించారు. అతను 1996లో హోంమంత్రి అయ్యాడు. జనవరి 99 నుండి నవంబర్ 2000 వరకు ఉపముఖ్యమంత్రి అయ్యారు. 2000, నవంబర్ 6న జ్యోతిబసు రాజీనామా చేసిన తర్వాత బుద్ధదేవ్ యాభై ఆరేళ్ల వయసులో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అయ్యారు. గూరా?లాండ్ తిరుగుబాటును ఎదుర్కోవడంలో మరియు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడంలో ముఖ్యమంత్రిగా ఆయన సాధించిన గొప్ప విజయాలలో ఒకటి. సాంస్కృతిక రంగం, పోలీసు శాఖలలో ఆయన కృషి ప్రశంసనీయం.

**నందిగ్రామ్ %-% హత్యాయత్నాలు**

పశ్చిమ బెంగాల్ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ దిలీప్ మిత్ర 2000లో రాసిన "ఆపరేషన్ బ్లాక్ స్టిలెట్టో, మై ఇయర్స్ ఇన్ ఇంటెలిజెన్స్" పుస్తకంలో బుద్ధదేవ్ అనేక హత్యాప్రయత్నాలను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ విషయం ప్రభుత్వ వర్గాల్లో బయటపెట్టి ఇన్ని సంవత్సరాలు అయినా%ా% బయట

**వక్ఫ్ సవరణ బిల్లు.. దేశ సమాఖ్య వ్యవస్థపై దాడి**

**-కె.సి వేణుగోపాల్**

**టీ మీడియా,అగస్ట్ 8, న్యూఢిల్లీ :** గురువారం లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. ఈ బిల్లుతో కేంద్ర ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థపై దాడికి పూనుకుందని కాంగ్రెస్ ఎంపి కె.సి వేణుగోపాల్ ధ్వజమెత్తారు. ఈరోజు లోక్‌సభలో వేణుగోపాల్ ఈ బిల్లుపై మాట్లాడుతూ.. 'హిందువులుగా మనం ఇతర మతాల విశ్వాసాన్ని గౌరవిస్తాం. కానీ ఈ బిల్లు రాజ్యాంగంపై ప్రాథమిక దాడి. ఈ బిల్లు ద్వారా కేంద్రం మత స్వేచ్ఛపై దాడి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ విభజన రాజకీయాలని దేశ ప్రజలు అంగీకరించరు. మేము హిందువులమే. అదే సమయంలో మేము ఇతర మతాల విశ్వాసాన్ని గౌరవిస్తాము. ఈ బిల్లు మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలు గుణపాఠం చెప్పినా మీకు అర్థం కాలేదు.' అని ఆయన అన్నారు.

'ఈ బిల్లు రాజ్యాంగంపై ప్రాథమిక దాడి. ఈ బిల్లు ద్వారా వక్ఫ్ పాలకమండలిలో ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉండేలా నిబంధన పెడుతున్నారు. ఇది మతస్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి. ముస్లింలు తర్వాత మీరు క్రిస్టియన్లవైపు వెళతారు. ఆ తర్వాత జైనులు. ఇలాంటి విభజన రాజకీయాలను కొనుక్కోవడానికి భారత ప్రజలు ఇప్పుడు సిద్ధంగా లేరు' అని వేణుగోపాల్ అన్నారు.

కాగా, కెసి వేణుగోపాల్ వ్యాఖ్యలతో సభలో గందరగోళం ఏర్పడింది. కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వేణుగోపాల్ వ్యాఖ్యల్ని తప్పుపట్టారు. ప్రతిపక్ష నేతలు సభలో గందరగోళం సృష్టించాలనుకుంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో సమాజంలో కొంతమందిని తప్పుదారి పట్టించాలనుకుంటున్నారు. దేశ ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మా మంత్రి సవివరంగా వివరిస్తారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య దేశాల్లో మనది కూడా ఒకటి అని ప్రహ్లాద్ జోషి అన్నారు.

# 12 గంటలకి పని పెంపు

**-వ్యతిరేకంగా ఐటి ఉద్యోగుల నిరసనలు**

**టీ మీడియా,ఆగస్టు8,ఇంటర్నెట్‌డెస్క్:** ఐటి ఉద్యోగులు రోజుకు 10 గంటల నుండి 12 గంటలు పనిచేస్తున్నారు. పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ ఐటి హబ్‌కి నిలయమైన కర్ణాటకలో ఉద్యోగులు నిరసనలు కొనసాగుతున్నాయి. ఆగస్టు 3వ తేదీన కర్ణాటక రాష్ట్ర ఐటి/ ఐటిస్ ఎంప్లాయిస్ యూనియన్ (కెఐటియు) నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఐటీ సేవల రంగాలకు చెందిన వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు. 10 గంటల నుంచి 14 గంటలకు పెంచుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లును ఉపసంహరించుకోవాలని వీరు డిమాండ్ చేశారు. ఈ నిరసనల్లో పనిగంటల పెంపుదలకు సంబంధించిన చట్టం కాపీని ఐటి ఉద్యోగులు తగలబెట్టారు. పనిదినాలను వ్యతిరేకిస్తూ వీరంతా నినాదాలు చేశారు. కార్మిక శాఖకు వినతి పత్రం అందించారు. ఈ నిరసనల్లో కెఐటియు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సహా ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కెఐటియు ప్రధాన కార్యదర్శి సుహాస్ అడిగి మాట్లాడుతూ.. 'ప్రస్తుత చట్టం ప్రతిపాదిత సవరణలు ప్రభుత్వం కొనసాగించకూడదని మేము డిమాండ్ చేస్తున్నాం. ఇది కార్మికుల వ్యక్తిగత జీవితంపైనా, ప్రాథమిక హక్కుపైనా దాడి చేయడమే. ఈ చట్ట సవరణను అమలు చేయడానికి చేసే ప్రయత్నాలను యూనియన్ వ్యతిరేకిస్తుంది' అని ఆయన అన్నారు.

ఐటి ఉద్యోగుల పని గంటల పెంపునకు సంబంధించి తెచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా కెఐటియు, ఇతర సంఘాలు ఉద్యమించాయి. పని గంటల పెంపు వల్ల ఐటి ఉద్యోగులు ఎదుర్కొనబోయే శారీరక, మానసిక సమస్యలపై యూనియన్ నాయకులు అవగాహన కల్పించారు. కార్మికుల శ్రేయస్సును పణంగా పెట్టి కార్పొరేషన్‌లకు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు కర్ణాటక ప్రభుత్వం యోచిస్తోంది. దీనికనుగుణంగానే పనిదినాలను 10 నుంచి 14 గంటలకు పెంచేందుకు ప్రయత్నిస్తోందని ఐటి ఉద్యోగులు పేర్కొన్నారు.

కర్ణాటక దాదాపు 2 మిలియన్లకు పైగా ఐటి ఉద్యోగులతో దేశంలోనే అతిపెద్ద ఐటి పరిశ్రమగా ఉంది. 'కర్ణాటక షాప్స్, కమర్షియల్ ఎస్టాబ్లిస్‌మెంట్స్ లా' అని పిలిచే ప్రస్తుతం చట్టాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం సవరించాలని యోచిస్తోంది. ఈ సవరణ వల్ల ఐటి ఉద్యోగుల గంటల పరిమితులను తొలగిస్తుంది. అవసరమైతే ఎక్కువ గంటలు పని చేయడానికి డిమాండ్ చేస్తుంది. ఈ చట్ట సవరింపు వల్ల 10 గంటల నుంచి దాదాపు 14 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ఐటి కంపెనీలు కోరినట్లే పని దినాలను పెంచేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

అయితే ఇండస్ట్రీ బాడీ (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీ ఎన్ఎఎస్ఎస్‌సిఓఎం) సంఘం గత నెలలో తాము పనిదినాన్ని పొడిగించమని కోరలేదని పేర్కొంది.భారతదేశంలోని ఐటి ఉద్యోగులు ఇతర దేశాల్లోని ఐటి ఉద్యోగుల కంటే ఎక్కువ గంటలు పనిచేస్తున్నారని కెఐటియు పేర్కొంది. 45 శాతం మంది ఐటి ఉద్యోగులు నిరాశతో ఉంటున్నారు. 50 శాతం మంది కార్మికులు తీవ్రమైన శారీరక ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారని వివిధ అధ్యయనాలు పేర్కొన్నాయని కెఐటియు తెలిపింది. పని గంటలు పెరగడం వలన మరణాల ప్రమాదం కూడా 35 శాతం వరకు పెరుగుతుందని డబ్ల్యుహెచ్ఓ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ) అధ్యయనాలు తెలిపాయని కెఐటియు ఈ సందర్భంగా నొక్కి చెప్పింది. ఎక్కువ పనిగంటలు కార్మికుల సామాజిక జీవితాన్ని




తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఉత్పాదకతపై ప్రతికూలంగా ప్రభావం చూపుతాయి అని కెఐటియు ఓ పత్రికా ప్రకటనలో పేర్కొంది.కెఐటియు యూనియన్ కార్యదర్శి సూరజ్ నిడియంగ పీపుల్స్ డిస్పాచ్‌తో మాట్లాడుతూ.. 'పని గంటల పెంపు వల్ల ఉద్యోగులు తమ వ్యక్తిగత జీవితం కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడున్న ఈ కొద్దిపాటి సమయం కూడా లేకుండాపోతుందని వారు భయపడుతున్నారు. పనిగంటలు పెంచినట్లయితే%ా% వర్క్‌కి %-% లైఫ్‌కి మధ్య బ్యాలెన్స్ అసాధ్యం' అని ఆయన అన్నారు. దేశంలో చాలా ఐటి కంపెనీలు కార్మికులకు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. చాలామంది ఓవర్‌టైమ్ పనిచేస్తున్నారు. ఈ పనికి పరిహారం ఇవ్వడం లేదు. పనిదినాలను పొడిగించకుండా ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ సమస్యల్ని పరిష్కరించాలని కెఐటియు డిమాండ్ చేస్తోంది.

## సింగరేణిలో సుశీ



ఉన్నప్పటికీ కేవలం 440 మంది ఉద్యోగులకు మాత్రమే ఈపీఎఫ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిసింది. మిగతా 340 మందికి ఈపీఎఫ్ సౌకర్యం కల్పించడం లేదని స్పష్టం అయింది. కొత్తగూడెం రిజనల్ కమీషనర్ సీఎంపీఎఫ్ కనకమ్మ ఈపీఎఫ్ కట్టడంలో జరుగుతున్న అవకతవకలు వాస్తమేనని నివేదిక ఇచ్చినట్లు సమాచారం.కాంట్రాక్టర్ %జుఖఱ% చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈపీఎఫ్ కనీస వేతనం లిమిట్ రూ.15,000 గా నిర్ణయించబడింది. కేంద్ర లేబర్ చట్టాల కనీస వేతన సర్క్యులర్ లకు అనుగుణంగా ప్రతి ఒక్క కార్మికునికి నెల జీతం దాదాపు రూ.15 వేలకు పైగానే ఉంది, ఈపీఎఫ్ సౌకర్యం కోల్పోయిన 340 (మంది కార్మికులు %ఇ% రూ.1,800 లు (ఎంప్లాయర్ మ్యాచింగ్ షేర్ ) క్ష్మ 5. 6,12,000 కాంట్రాక్టర్ నెలకు మిగులుచుకోవడం జరుగుతుంది. ఈ యొక్క వర్కొట్ దాదాపు 66 నెలల కాలం పూర్తి చేసుకుంది. 6,12,000ఐ340 క్ష్మ 5. 4,03,92,000 0 మిగిల్చుకోవడం జరిగింది.

## యాంకర్ సుమకు రియల్ ఎస్టేట్ కష్టాలు

ఫ్లాట్స్ కొన్నామని సదరు బాధితులు ఆరోపిస్తున్నారు. అంతే కాదు సదరు రియల్‌ఎస్టేట్ సంస్థ బోర్డ్ తిప్పేయడంతో బాధితులు సుమకు లీగల్ నోటిసులు పంపారు. ఈ వివాదంపై సుమ కనకాల తన ఇన్‌స్టా ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.నేను 2016 నుండి 2018 వరకే అగ్రిమెంట్ చేసుకున్న యాడ్‌ను ఇప్పుడు వైరల్ చేసి నాకు నష్టం కలిగిస్తున్నారు. గడువు పూర్తయిన తరువాత కూడా నా పర్మిషన్ లేకుండా నా యాడ్‌ను సోషల్‌మీడియాలో పెడుతున్నారు. అందుకే ఆ సంస్థకు లీగల్ నోటిసులు కూడా పంపాను. అంతేకాదు ప్రజలు కూడా అధికారిక న్యూస్ ఛానెల్స్‌లో ప్రసారమయ్యే యాడ్స్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. ఎప్పుడూ నాకు ప్రేమను పంచే అందరికి థ్యాంక్స్ అంటూ తన ఇన్‌స్టా ఖాతాలో రాసుకొచ్చారు. ఏపీలోని రాజమండ్రికి చెందిన రాకీ అవెన్యూస్ అనే రియల్ ఎస్టేట్ సంస్థలో తమ కలలను సాకారం చేసుకోవడానికి సొంత ఇంటికోసం ప్రజలు దాదాపుగా 88 కోట్లు చెల్లించారు. కానీ సంస్థ బోర్డు తిప్పేసింది. ఈ సంస్థ వాణిజ్య ప్రకటనలో సుమ నటించారు. అంతేకాదు సుమ భర్త రాజీవ్ కనకాల కూడా ఈ సంస్థకు అధికారిక ప్రచారకర్త (బ్రాండ్ అంబాసిడర్) గా వ్యవహరించారట.